Place your advertisements
on website

https://rajadhanivartalu.com
call us at whatsapp
9440662699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు

- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com

9440662699

అమరావతి, సంపుట(Vol) : 9 సంచిక (Issue): 26, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక వెల : రూ. 2.00 (Andhra Pradesh CAPITAL's First Telugu సోమవారం(Mon) 15 - ఆదివారం(Sun)21, జూలై - 2024

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

BUY / SELL CAPITAL AMARAVATI
CRDA LPS PLOTS- 9440662699

## అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరిగేలా చూడాలి



- **అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరిగేలా చూడాలి**
- **రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు,శాసన సభాపతి సూచన.**
- **ప్రభుత్వానికి,ఉభయ సభలకు మధ్య పూర్తి సమన్వయ ఉండేలా అధికారులు చూడాలి,సభల్లో ప్రతి ఒక్క సభ్యునికి గౌరవం దక్కాలి**
- **శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు.**
- **అధికారులు సంపూర్ణమైన సమాచారం నిర్ధిష్ట సమయంలోపు మంత్రులకు అందజేయాలి.**
- **శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**
- **ప్రజలకు జవాబుదారీగా వ్యవహరిస్తూ,సభా సాంప్రదాయాలు పాటిస్తూ, సభా గౌరవం నిలబెట్టేలా సమావేశాలు నిర్వహించాలి**
- **రాష్ట్ర ఆర్థిక,శాసన సభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్**

**రాజధాని వార్తలు, అమరావతి:** ఈనెల 22వ తేదీ నుంచి రాష్ట్ర శాసన సభ సమావేశాలు ప్రారంభమవుతున్న తరుణంలో అన్ని శాఖల కార్యదర్శులతో శాసన సభ సమావేశ మందిరంలో శుక్రవారం శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు,శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు,ఆర్థిక,శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి విధి విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా వ్యవహరించేది ప్రభుత్వ అధికారులేనని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలంటే అధికారుల పాత్ర కీలకమని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు అన్నారు.సభలో ప్రజా ప్రతినిధులు చర్చించి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు జరిగినట్టే అని భావించి తదను గుణంగా హామీలు కార్యరూపం దాల్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే ప్రభుత్వం పారదర్శకమైన పాలన ప్రజలకు అందించినట్లు అవుతుందని మండలి చైర్మన్ పేర్కొన్నారు.సభలో ప్రతి ఒక్క సభ్యునికి గౌరవం దక్కాలని అన్నారు.

శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ రాష్ట్రానికి చెందిన ముఖ్యమైన అధికారు లందరినీ ఈ సమావేశం సందర్భంగా కలవడం తనకు సంతోషంగా ఉంది అన్నారు.శాసన సభ సమావేశాలు ఏవో జరిగాయి అంటే జరిగినట్టు కాకుండా సభలోని ప్రతి మాట,చర్చ సభ్యులకే పరిమితం కాదని ప్రజలను దృష్టిలో ఉంచుకుని సభ నిర్వహణకు సహకరించాలని సభ్యులను కోరుతున్నట్టు చెప్పారు. చర్చ సజావుగా జరగాలంటే సంబంధిత శాఖల అధికారుల పాత్ర అత్యంత కీలకమని గ్రహించాలన్నారు.నిర్ధిష్ట గడువులోపు సభలో చర్చకు వచ్చే అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు సకాలంలో మంత్రులకు అందజేయాలని ఆదేశించారు. అవసరమైతే ఒకరోజు ముందుగానే అధికారులు మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసుకుంటే మంచిదని సూచించారు.సభలో మంత్రులు ఇచ్చే సమాధానాలు సభ్యులతో పాటు అవి ప్రజలకు కూడా చేరుతాయని గ్రహించాలని అయ్యన్న పాత్రుడు అన్నారు. సమావేశాలు జరుగుతున్న సమయంలో సమన్వయ కర్తగా ఒక నోడల్ అధికారిని కూడా నియమించి అధికారులకు, మంత్రులకు సహకరించేందుకు కృషి చేయాలని స్పీకర్ కోరారు.

రాష్ట్ర ఆర్థిక మరియు శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం తరువాత తొలిసారి సభను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రజలకు జవాబుదారీ తనంతో అర్ధవంతమైన చర్చలతో ప్రజలకు మేలు జరిగేలా ఉభయ సభల నిర్వహణకు కృషి చేయాలని ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం లభిస్తుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలను సజావుగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. సమావేశాలు ముగిసే వరకు అధికారులు సంబంధిత శాఖల మంత్రులకు అందుబాటులో ఉంటారని హామీ ఇస్తున్నామని తెలియజేశారు.

ఈసమావేశంలో శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర,ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ ఎం. విజయారాజు తదితరలు పాల్గొన్నారు.

RAJADHANIVARTALU.COM

## అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్



- **అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలి**
- **15 శాతం గ్రోత్ రేట్ సాధించడం ద్వారా తలసరి ఆదాయం రెట్టింపు అవుతుంది: సీఎం నారా చంద్రబాబు నాయుడు**
- **వికసిత్ ఆంధ్రప్రదేశ్ - 2047 కోసం విజన్ డాక్యుమెంట్ పై నీతి ఆయోగ్ తో చర్చించిన ముఖ్యమంత్రి**

**రాజధాని వార్తలు, అమరావతి:** అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలని ఏపీ సిఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ – 2047 కోసం విజన్ డాక్యుమెంట్ పై నీతి ఆయోగ్ తో చంద్రబాబు చర్చించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు శుక్రవారం సమావేశమయ్యారు. వికసిత్ భారత్ – 2047 కు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లుగానే వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047కు విజన్ డాక్యుమెంట్ తయారు చేయడంపై నీతి ఆయోగ్ తో చర్చించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 కోసం విజన్ ప్రణాళికపై నీతి ఆయోగ్ సీఈవో, ప్రతినిధులు, నిపుణులతో సీఎం సమావేశం అయ్యారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రాజెక్టులపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి తన గత అనుభవాలు, నిర్ణయాలు, వాటి ఫలితాలు, భవిష్యత్ ఆలోచనలను నీతి ఆయోగ్ తో పంచుకున్నారు. దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికలతో ఏపీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ప్రభుత్వాలు విజన్ తో పనిచేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో సంస్కరణలు, విజన్ తో వచ్చిన ఫలితాలు మనం చూశాం. నేడు వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం విజన్ 2047 సిద్ధం చేసుకుని ప్రయాణం సాగించాలి. వినూత్న ఆలోచనతో, టెక్నాలజీని ఉపయోగించుకుని పేదరికం లేని సమాజం సాధించాలి. అందుకు అనుగుణంగా వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ విజన్ 2047 సిద్ధం చేయాలి. జనాభా సమతుల్యతపై లోతైన కసరత్తు చేసి ప్రణాళిక సిద్ధం చేయాలి. రానున్న రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయి.

అమరావతి, వైజాగ్ ఎఐ హబ్స్ గా రూపొందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలి. రాష్ట్రంలో ఎఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఉన్నాం. ప్రతి సామాన్యుడికీ ఫలాలు అందాలి.....రాష్ట్ర స్థాయి నుంచి మండల, కుటుంబ స్థాయి వరకు ఒక యునిట్ గా ప్రణాళికలు రచించాలి. అప్పుడే విజన్ డాక్యుమెంట్ కు సార్థకత చేకూరుతుంది. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను తీసుకురావడంతో పాటు, ప్రకృతికి వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా విధానాలు ఉండాలి. సీమలో హార్టికల్చర్ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తే రైతులు లబ్ధి పొందుతారు. రాష్ట్ర ప్రగతిలో కీలకమైన విద్యుత్ రంగంలో రానున్న రోజుల్లో అనూహ్య మార్పులు వస్తాయి...వాటికి అనుగుణంగా వ్యవస్థలను, ప్రజలను సిద్ధం చేయాలి. 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా ప్రభుత్వం పని చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. 15 శాతం వృద్ధి రేటు సాధించడం ద్వారా ప్రజల తలసరి ఆదాయం రెట్టింపు అవుతుంది. తద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. దీన్ని సాధించడానికి అవసరమైన సెక్టార్ లలో అమలు చేయాల్సిన ప్రణాళికలు కీలకం. మానవ వనరుల విషయంలో నైపుణ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలి. దీని కోసం పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు సిలబస్ రూపొందించాలి" అని ముఖ్యమంత్రి అన్నారు. కొత్త టెక్నాలజీని, అవకాశాలను అందిపుచ్చుకునే విధానాలు విజన్ డాక్యుమెంట్ లో ఉండాలన్నారు. సంపద సృష్టికి దోహదపడే పాలసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఐఐటి, ఐఐఎం, ఐ.ఎస్.బీ వంటి సంస్థలు, మేధావులు, నిపుణులతో చర్చించి డాక్యుమెంట్ సిద్ధం చేయాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మారుమూల గ్రామంలో ఉన్న సామాన్య వ్యక్తికి కూడా ఫలితాలు అందేలా విజన్ ఉండాలని సిఎం అన్నారు.

రానున్న రోజుల్లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్ పై మరిన్ని సమావేశాలు, సమాలోచనలు జరిపి...దాన్ని విడుదల చేయాలని ముఖ్యమంత్రి భావించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పొందూరు ఖాదీపై వీడియో పోటీలు

- ఏపీ చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో పోటీల నిర్వహణ
- వీడియోల సమర్పణకు ఆగష్టు 1వ తేదీ ఆఖరు
- కె. శ్రీకాంత్ ప్రభాకర్, ఏపీ చేనేత , జౌళి శాఖ కమిషనర్

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆగష్టు 7న పొందూరు ఖాదీపై వీడియో పోటీలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ శ్రీ కె. శ్రీకాంత్ ప్రభాకర్ శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రజల్లో చైతన్యం రగిలించడమే కాక స్వదేశీ వస్తు ఉద్యమంలో కూడా చేనేత వస్త్ర ఉత్పత్తి కీలక పాత్ర పోషించిందన్నారు. మహాత్మా గాంధీని ఎంతగానో ప్రభావితం చేసిన పొందూరు ఖాదీ వస్త్రాలు శ్రీకాకుళంనకు 25కి.మీ.ల దూరంలోని పొందూరు గ్రామంలో తయారు కాబడి నేటికీ ప్రసిద్ధి పొందుతున్నాయన్నారు. అందులో భాగంగా భారతీయ చరిత్రలో చేనేత యొక్క ప్రాధాన్యతకు గుర్తింపుగా 2015 నుంచి ప్రతి ఏటా ఆగష్టు 7న జాతీయ చేనేత దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు.

పొందూరు ఖాదీపై వీడియో పోటీలు.. ఈ ఏడాది జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పొందూరు ఖాదీ తయారీపై 'వీడియో' పోటీలు నిర్వహిస్తోందన్నారు. ఈ పోటీలో పాల్గొనదలచినవారు పొందూరు ఖాదీ వస్త్ర తయారీలోని అన్ని దశలను పొందుపరుస్తూ చక్కటి వీడియోను రూపొందించాలన్నారు. ఉత్తమ వీడియోకు నగదు పారితోషకం మరియు ప్రశంసా పత్రం అందించి ఘనంగా సత్కరించడం జరుగుతుందని తెలిపారు.

ఉత్సాహవంతులైన వారు ఇతర వివరాలకు శ్రీనివాస రెడ్డి, సహాయ సంచాలకులు, ఫోన్ నెం. 9492344466, కమిషనర్ కార్యాలయం, చేనేత మరియు జౌళి శాఖ, 4వ అంతస్తు, IHC కార్పోరేట్ బిల్డింగ్, మంగళగిరి, గుంటూరు జిల్లా వారిని 2024 జులై 26 తేదీ లోగా సంప్రదించి తమ వీడియోలను ఆగష్టు 1వ తేదీలోగా సమర్పించాలని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ శ్రీ కె. శ్రీకాంత్ ప్రభాకర్ అన్నారు.

rajadhanivartalu.com

## రషీద్ కుటుంబ సభ్యులకు వైయస్ జగన్ పరామర్శ

- **రషీద్ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ముఖ్యమంత్రి**
- **వైయస్ జగన్ రాకతో పోటెత్తిన వినుకొండ పట్టణం**

పల్నాడు: టీడీపీ గూండాల చేతిలో బుధవారం రాత్రి వినుకొండలో నడిరోడ్డుపై దారుణంగా హత్యకు గురైన వైయస్‌ఆర్‌సీపీ కార్యకర్త రషీద్ కుటుంబాన్ని వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. రషీద్ చిత్రపటానికి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. రషీద్ తల్లిదండ్రులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అధైర్యపడవద్దు..అండగా ఉంటానని వైయస్ జగన్ హామీ ఇచ్చారు.

కాగా ఉదయం తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలు దేరిన వైయస్ జగన్ గుంటూరు, చిలకలూరిపేట, నరసరావుపేట బైపాస్ మీదుగా వినుకొండ చేరుకున్నారు. మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి భద్రతపై




చంద్రబాబు సర్కార్ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. వినుకొండ పర్యటన నేపథ్యంలో అర్ధరాత్రి నుంచే వైయస్ జగన్‌కు భద్రతను తగ్గించిన ప్రభుత్వం.. ఆయనకు పాత బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని కేటాయించింది. రిపేర్‌లో ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఇవ్వడంతో మార్గంలో పలుమార్లు వాహనం మొరాయించింది. దీంతో మధ్యలోనే బుల్లెట్ ప్రూఫ్ వాహనం నుంచి దిగిన వైయస్ జగన్.. మరో వాహనంలో వినుకొండకు వెళ్లారు.

రోడ్డుకు ఇరువైపులా భారీగా ఉన్న కార్యకర్తలు, ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. జోరుగా వర్షం కురుస్తున్నా జనం రోడ్లపైకి వచ్చి వైయస్ జగన్‌కు ఘన స్వాగతం పలికారు. భారీగా తరలివచ్చి ప్రజలకు వైయస్ జగన్ కారు దిగి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. దారి పొడవునా ఉద్దేశ్యపూర్వకంగా పోలీసులు ఆటంకాలు కల్పించారు. వైయస్ జగన్ వెంట నాయకుల వాహనాలు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. 15 సార్లు వైయస్ జగన్ కాన్వాయ్ కి ఆటంకాలు కలిగించారు. పోలీసులు ఆంక్షలు, ఆటంకాలు తో ఆలస్యంగా వైయస్ జగన్ వినుకొండ చేరుకున్నారు. జననేత రాకతో వినుకొండ పట్టణం పోటెత్తింది.

# 24న ఢిల్లీలో ధర్నా-వైయస్ జగన్ మోహన్ రెడ్డి వెల్లడి

**వైయస్ఆర్‌సీపీ కోసం పని చేశాడని రషీద్‌ను హత్య చేశారు**

**వ్యక్తిగత కారణాలని పోలీసులు క్రియేట్ చేశారు**

**హత్య చేసిన జిలాని వైయస్ఆర్‌సీపీ కార్యకర్త అని దుష్ప్రచారం చేశారు**

**నిందితుడు జిలాని టీడీపీ మనిషే**

**రాష్ట్రపతి, ప్రధాని, హోం మంత్రి అపాయింట్‌మెంట్ కోరతాం**

**ఢిల్లీలో ధర్నా చేస్తాం..రాష్ట్రపతి పాలనను డిమాండు చేస్తాం**



**రాజధాని వార్తలు, అమరావతి:** ఏపీలో అరాచక పాలనకు నిరసనగా ఈ నెల 24వ తేదీ బుధవారం ఢిల్లీలో ధర్నా చేస్తామని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం దారుణ హత్యకు గురైన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రషీద్ కుటుంబాన్ని వైయస్ జగన్ శుక్రవారం పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులకు నిరసనగా బుధవారం ఢిల్లీలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ధర్నా చేస్తున్నట్లు వైయస్ జగన్ ప్రకటించారు. ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండు చేస్తామని చెప్పారు. ఢిల్లీలో ప్రధాని సహా అందరినీ కలుస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులకు కేంద్రానికి వివరిస్తామన్నారు.

ఎవరిని అడిగినా చెబుతారు:

రాష్ట్రంలో ఈరోజు ఒక ఆటవిక పాలన సాగుతోంది. గత 45 రోజులుగా రాష్ట్రంలో పరిస్థితి ఏమిటన్నది ఏ సామాన్యుడిని అడిగినా కూడా, ఆ సామాన్యుడి నోటి నుంచి వచ్చే మాట ఒక్కటే.. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అన్నది లేదు అన్నది.

టీడీపీ వారైతే చాలు..:

రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతోంది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వారు ఎవరైనా సరే, వారు తెలుగుదేశం పార్టీ వారు అయితే చాలు, ఎవరినైనా సరే, పోయి కొట్టొచ్చు. ఎవరి ఆస్తిని అయినా ధ్వంసం చేయొచ్చు. ఎవరినైనా కూడా హత్య చేయొచ్చు. ఎవరి మీద అయినా హత్యాయత్నం చేయొచ్చు.

నీచమైన సంస్కృతి:

తెలుగుదేశం పార్టీ వారు ఏం చేసినా కూడా, పట్టించుకోకుండా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తారు. అటు వైపు నుంచి ఇంకా ఎవరైనా కేసు పెడితే.. పోలీసులు దొంగ కేసులు కూడా బనాయిస్తారు అనే ఒక నీచమైన సంస్కృతి ఈరోజు రాష్ట్రంలో రాజ్యమేలుతోంది.

ఇదేనా మీ పాలన?:

చంద్రబాబునాయుడుగారిని ఒకటే ఒకటి అడుగుతున్నాను. ఈ 45 రోజుల పాలనలో ఏకంగా 36 రాజకీయ హత్యలు జరిగాయి. 300కు పైగా హత్యాయత్నాలు జరిగాయి. ఇంకా తెలుగుదేశ్యం పార్టీ వారి వేధింపులు భరించలేక 35 మంది ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. 560 చోట్ల ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేశారు. ఇంట్లో చొరపడుతున్నారు. ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. షాపులను కాల్చేస్తున్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులకు చెందిన చీనీ చెట్లు నరికేస్తున్నారు. 490 చోట్ల ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేశారు. ఇవి కాక 1000కి పైగా దౌర్జన్యాలు, దాడులు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 45 రోజుల తరవాత రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఇది.

ఈ హత్య ఒక ఉదాహరణ:

ఆలోచన చేయమని నేను అడుగుతున్నాను. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి, ఈ రషీద్ కేసు ఒక ఉదాహరణగా తీసుకొండి.

ఇదే జిల్లాకు ఇంతకు ముందు రవిశంకర్‌రెడ్డి అనే ఒక మంచి ఆఫీసర్ ఎస్పీగా ఉన్నారు. ఆయన సమర్థుడు. అయితే ఎన్నికల ముందు వీళ్లకున్న పలుకుబడితో ఆ ఆఫీసర్‌ను తప్పించేశారు. ఆ తరవాత వీళ్లకు కావాల్సిన బిందుమాధవ్ అనే ఆఫీసర్‌ను ఎస్పీగా తెచ్చుకున్నారు. ఈ బిందుమాధవ్ అనే అధికారి ఎంత అన్యాయస్తుడంటే.. చివరకు ఎన్నికల సంఘమే నిర్ణయం తీసుకుని ఆయన్ను సస్పెండ్ చేసింది. ఆ తరవాత ఎన్నికల సంఘమే.. మల్లికాగర్గ్ అనే అధికారిని జిల్లా ఎస్పీగా నియమించింది. అయితే చంద్రబాబునాయుడుగారు అధికారం చేపట్టగానే, ఆమెను పంపించేశారు. ఆ ఆఫీసర్ తెలుగుదేశం పార్టీ వారికి సహకరించదు లఅని చెప్పి, ఆమెను పంపించేసి, వీళ్లకు సంబంధించిన వ్యక్తి శ్రీనివాస్ అనే ఆఫీసర్‌ను జిల్లా ఎస్పీగా తెచ్చుకున్నారు.

కొత్త ఎస్పీ వచ్చిన వెంటనే..:

జిల్లాకు ఈ కొత్త ఎస్పీ వచ్చిన రెండు, మూడు రోజులకే ఈ హత్య జరిగింది. ఆ హత్య కూడా ఏమిటి? నడిరోడ్డు మీద, ప్రజలందరూ చూస్తుండగా నరికి చంపారు. హతుడు రషీద్ ఒక సామాన్య వ్యక్తి. ఒక వైన్‌షాప్‌లో పని చేసుకుంటూ తన జీవితం కొనసాగిస్తున్నాడు. అలాంటి సామాన్యమైన వ్యక్తిని అందరూ చూస్తుండగానే, నడిరోడ్డు మీద కత్తితో దారుణంగా నరకడం.. అలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులందరినీ రాష్ట్రమంతా ఇలా కిరాతకంగా నరికి చంపుతాం.. అన్న మెసేజ్ పంపడం..

మీడియా ముసుగులో..:

పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే.. పోలీసు వ్యవస్థ కూడా వీళ్లదే. ఇదే ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 కూడా పత్రికలు, మీడియా ముసుగులో ఏ స్థాయికి దిగజారారో ఒక్కసారి గమనించమని అడుగుతున్నాను.

ఈనాడులో ఓ స్టోరీ. అప్పుడెప్పుడో ఈ జిలానీకి చెందిన మోటార్‌బైక్ కాలిందట. దాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ వాళ్లు కాల్చారట. అందుకే ఈ హత్య జరిగిందన్న ఒక దిక్కుమాలిన కథనం రాశారు. అలా వీరు చేస్తున్న దుష్ప్రచారాలు, చెబుతున్న అబద్ధాలకు వీరంతా సిగ్గుతో తల దించుకోవాలి.

తీరా చూస్తే.. ఇదీ వాస్తవం:

తీరా చూస్తే, ఆ మోటార్‌బైక్ జిలానీకి చెందింది కాదు. ఆసిఫ్ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తిది. ఆ ఘటనపై ఆసిఫ్ ఫిర్యాదు మేరకు పోలీసులు టీడీపీ నాయకులపై కేసు కూడా నమోదు చేశారు. మోటార్‌బైక్‌ను తగలబెట్టడమే కాకుండా, ఆసిఫ్ తల కూడా పగలగొట్టారని ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ ఏడాది జనవరి 17న ఆసిఫ్ ఫిర్యాదు చేస్తే.. పోలీసులు కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కూడా రాశారు. అయితే ఆ ఘటన ఎప్పుడో జరిగిందని, దానిపై ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదంటూ.. తప్పుడు ప్రచారం కూడా చేశారు. కానీ, ఆ ఘటన జరిగింది ఈ ఏడాది జనవరి 17న.

అసలు జరిగిన ఘటన. ఆసిఫ్ బైక్ కాల్చేశారు. ఆయన ఎవరు అంటే, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడు. ఆ పని చేసింది ఎవరు అంటే, తెలుగుదేశం పార్టీ నాయకులు. టీడీపీ మాజీ ఛైర్మన్ ఫహీమ్. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆయూబ్‌ఖాన్.

వాస్తవాల దారుణ వక్రీకరణ:

ఎంత దారుణంగా వాస్తవాలు వక్రీకరిస్తున్నారంటే.. కొత్తగా ఎస్పీ వస్తాడు. ఆయన వచ్చిన మూడు రోజులకే హత్య జరుగుతుంది. ఘటన జరిగిన గంటకే బయటకు వచ్చిన ఎస్పీ ఏం చెప్పాడంటే.. ఈ హత్యకు కారణం ఇద్దరి మధ్య ఉన్న వ్యక్తిగత కక్షలని, అందుకే జిలానీ, రషీద్‌ను చంపాడని ప్రకటించారు.

మరి ఇదేమిటి?:

కేసు పెట్టామని చెబుతున్నారు. మరి నేను అడుగుతున్నాను. కేసు పెట్టినప్పుడు, ఒట్టి జిలానీ మీదనే కేసు పెట్టారు..

(మరి ఇదేమిటి? అంటూ ఒక ఫోటో చూపారు..)

ఇందులో జిలానీ అనే వ్యక్తి, స్వయంగా ఇక్కడి ఎమ్మెల్యే భార్యకు కేక్ తినిపిస్తున్నాడు. అంటే వీళ్ల మధ్య సంబంధాలు ఎంత బలంగా ఉన్నాయో చెప్పడానికి, ఇంతకన్నా నిదర్శనం కావాలా?.

లోకేష్ పుట్టినరోజు సందర్భంగా వారు కేక్ కట్ చేయడం. ఆ కేక్‌ను ఈ జిలానీ అనే వ్యక్తి స్వయంగా ఎమ్మెల్యే భార్యకు తినిపించడం.. జిలానీకి టీడీపీ నాయకులతో అంత సత్సంబంధాలు ఉన్నాయి..

(అంటూ ఎమ్మెల్యేతో, ఆయూబ్‌ఖాన్, షమీమ్‌ఖాన్‌తో జిలానీ దిగిన ఫోటోలు చూపారు)

మరి వీళ్లెవరూ కేసులో ఎందుకు లేరు? వారిపై కేసు ఎందుకు నమోదు చేయలేదు?. ఇంతకన్నా అన్యాయం ఇంకా ఏమైనా ఉంటుందా?.

ఎంపీ నియోజకవర్గంలో తిరగొద్దా?:

నిన్న కూడా మిథున్‌రెడ్డి అంశం మీరంతా చూశారు. సాక్షాత్తూ ఒక సిట్టింగ్ ఎంపీ, తన నియోజకవర్గంలో తిరగకూడదా? పుంగనూరు ఎంపీ నియోజకవర్గంలో ఉంది. తన పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు సెగ్మెంట్లలో ఒక అసెంబ్లీ నియోజకవర్గం పుంగనూరు. ఆ నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఆ ఎంపీ తండ్రి. ఆయనే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.

ఈ పరిస్థితి ఎక్కడైనా ఉందా?:

అదే పుంగనూరులో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప ఉంటున్నారు. ఆయన ఇంటికి ఎంపీ మిథున్‌రెడ్డి వెళ్లినప్పుడు, ఆ ఇంటిని దిగ్బంధం చేసి, ఇంటి మీద రాళ్లు వేసి, కార్లు ధ్వంసం చేసి.. చివరకు రెడ్డప్ప కారును ఏకంగా తగలబెట్టి.. ఇవన్నీ పోలీసుల సమక్షంలోనే జరిగాయంటే... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దిగజారిపోయిన ఇంత దారుణ పరిస్థితి ఇంకా ఎక్కడైనా కనిపిస్తుందా?.

దొంగ కేసులు పెడుతున్నారు. పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించే పరిస్థితి తెచ్చారు. లా అండ్ ఆర్డర్ చివరకు ఏ స్థాయికి పడిపోయిందంటే.. దాని గురించి పోలీసులు పట్టించుకునే పరిస్థితి లేదు. అమ్మాయిల మీద అత్యాచారాలు జరుగుతున్నాయి. పోలీసులెవ్వరూ పట్టించుకోవడం లేదు. అఘాయిత్యాలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. వాటన్నింటినీ పట్టించుకోవాల్సిన అవసరం ఏముంది? చంద్రబాబునాయుడుగారు పట్టించుకోవద్దంటున్నారు కదా, అని చెప్పి వదిలేసిన పరిస్థితులు.

ఆనాడు అన్నీ సవ్యంగా..:

నేను ఒకటే గుర్తు చేస్తున్నా. గతంలో వైయస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజు కూడా తెలుగుదేశం పార్టీ వారిని కొట్టండి. చంపండి. వారికి ప్రభుత్వ పథకాలు ఇవ్వొద్దు.. అని ఏ రోజు కూడా చెప్పలేదు. అక్కచెల్లెమ్మల చేతిలోని ఫోన్లలో దిశ యాప్ ఉండేది. ఏ ఆపద వచ్చినా ఆ ఫోన్‌ను అయిదుసార్లు ఊపినా లేక యాప్ (ఎస్ఓఎస్) బటన్ నొక్కినా, వెంటనే పోలీసులు అక్కడికి చేరుకునే పరిస్థితి ఉండేది. కానీ ఈరోజు లా అండ్ ఆర్డర్ పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయాయి.

అసలు ఎందుకీ పరిస్థితి వచ్చింది?. కారణం, చంద్రబాబునాయుడుగారు అనే వ్యక్తి, తప్పుడు మాటలు చెప్పి, తప్పుడు వాగ్దానాలు చేసి, ప్రజలను మోసం చేసి, వారికి ఆశలు కల్పించి, ముఖ్యమంత్రి పదవిలోకి ఎక్కాడు.

అదే జగన్ ఉండి ఉంటే..:

చంద్రబాబునాయుడుగారిని నేను అడుగుతున్నాను. ఇదే జగన్ ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే.. గత 5 సంవత్సరాల పాలన చూడండి.

ప్రతి మూడు నెలలు గడవగానే.. ఆ త్రైమాసిక విద్యాదీవెన వచ్చి ఉండేది. ఈరోజు జనవరి, ఫిబ్రవరి, మార్చి.. ఆ క్వార్టర్ విద్యాదీవెన పోయింది. అలాగే ఏప్రిల్, మే, జూన్.. ఆ క్వార్టర్‌ది కూడా పోయింది. అంటే, రెండు క్వార్టర్ల విద్యాదీవెన బకాయిలు. జగనే ఉండి ఉంటే, అవి ఇచ్చేవాడు. పిల్లలకు మేలు జరిగి ఉండేది.

జగనే ఉండి ఉంటే, ప్రతి ఏప్రిల్‌లో వసతిదీవెనకు సంబంధించిన ఒక వాయిదా తల్లి ఖాతాలో పడి ఉండేది.

జగనే ఉండి ఉంటే, ఈపాటికే రైతు భరోసా కింద తొలి విడత సాయం అంది ఉండేది.

జగనే ఉండి ఉంటే, అమ్మ ఒడి డబ్బులు ఈపాటికే తల్లులకు వచ్చి ఉండేది. ప్రతి జూన్‌లో అమ్మ ఒడి డబ్బులు తల్లులకు వచ్చి ఉండేవి.

జగనే ఉండి ఉంటే, ప్రతి ఏప్రిల్‌లో అక్కచెల్లెమ్మలకు సంబంధించిన సున్నా వడ్డీ డబ్బులు, ఈపాటికే వచ్చి ఉండేవి.

జగనే ఉండి ఉంటే, మత్స్యకార భరోసా. ప్రతి ఏప్రిల్ నుంచి జూన్ వరకు.. ఇచ్చే ఆ సాయం అంది ఉండేది.

ఈరోజు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోవడం.. ఇప్పుడు గత ఎన్నికల ముందు చంద్రబాబుగారు చెప్పిన మాటలు నమ్మిన ప్రతి అక్కచెల్లెమ్మ ఎదురు చూస్తోంది.

చంద్రబాబు ఏమేం హామీలు ఇచ్చారు:

ఎన్నికల ముందు చంద్రబాబుగారు ఏం చెప్పారు?. జగన్ అయితే ఒక్క రూ.15 వేలు మాత్రమే ఇస్తాడు. అదే మేం అధికారంలోకి వస్తే.. రూ.15 వేలు నీకు, రూ.15 వేలు నీకు, రూ.15 వేలు నీకు.. మీ ఇంట్లో నలుగురు పిల్లలు ఉన్నారా? అంటే మీకు రూ.60 వేలు వస్తాయి.

మళ్లీ ఆ ఇంట్లో అమ్మను చూపించి, నీకు రూ.18 వేలు ఇస్తాం అన్నారు. ఈ మాటలన్నీ చెప్పారు. ఈరోజు ప్రతి అక్కచెల్లెమ్మ ఎదురు చూస్తోంది. ఇంకా ఎన్నికల ముందు నీవు చెప్పిన మాట ఏమిటి?

18 ఏళ్ల నుంచి 59 ఏళ్లలోపు ఉన్న ప్రతి అక్కచెల్లెమ్మకు నెలకు రూ.1500 ఇస్తాం అన్నావు. రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో 4.12 కోట్ల మంది ఉన్నారు. అంటే దానర్థం ఏమిటి? వారంతా 18 ఏళ్లకు పైబడిన వారే కదా? మరి అందులో 2.10 కోట్ల మంది అక్కచెల్లెమ్మలు ఉన్నారు. అంటే వారంతా 18 ఏళ్లకు పైబడిన వారే కదా?

వారంతా అడుగుతున్నారు:

రాష్ట్రంలో పెన్షన్ తీసుకుంటున్న అక్కచెల్లెమ్మలను పక్కన పెడితే, ఏకంగా 1.80 కోట్ల మంది అక్కచెల్లెమ్మలు మీరు ఇస్తామని చెప్పిన నెలకు రూ.1500 సాయం గురించి అడుగుతున్నారు.

ఇవాళ ప్రతి పిల్లాడు అడుగుతున్నాడు. జగన్‌మామ ఉన్నప్పుడు అమ్మ ఒడి కింద, మా అమ్మకు రూ.15 వేలు ఇచ్చేవాడు..

నువ్వు తల్లికి వందనం అన్నావు. మా ఇంట్లో నలుగురు పిల్లలం ఉన్నాం. మరి మాకు రూ.60 వేలు ఇవ్వాలి. ఎప్పుడు ఇస్తావు అని అడుగుతున్నారు.

ప్రతి రైతు అడుగుతున్నాడు. ఈ ఏడాది సాగు పనులు మొదలయ్యాయి. వైయస్ జగన్ ఉండి ఉంటే, ఇప్పటికే రైతు భరోసా సొమ్ము వచ్చి ఉండేదని. నీవు రైతుకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఇస్తానన్నావు. రాష్ట్రంలో 50 లక్షల మంది రైతులు ఆ సాయం గురించి అడుగుతున్నారు.

ఇవాళ పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలు అడుగుతున్నారు. వారు ఏప్రిల్‌లో సున్నా వడ్డీకి సంబంధించిన డబ్బులు కట్టాలి. మరి ఆ డబ్బు ఎందుకు కట్టడం లేదని వారు అడుగుతున్నారు.

ఇంకా చదువుకునే పిల్లలు కూడా అడుగుతున్నారు. వారి ఫీజులు మీరు ఇవ్వడం లేదు. వారి కాలేజీ యాజమాన్యాలు అడుగుతున్నాయి. ఫీజు మీరు చెల్లించకపోవడంతో, వారికి కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. రెండు త్రైమాసికాలకు సంబంధించిన విద్యాదీవెన ఎందుకు ఇవ్వడం లేదని అడుగుతున్నారు.

వసతి దీవెన ఎందుకు ఇవ్వడం లేదని తల్లులు అడుగుతున్నారు. మత్స్యకారులు కూడా అడుగుతున్నారు తమ సాయం గురించి.

అందని దృష్టి మళ్లించేందుకే..:

వీటన్నింటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు, వారు ప్రశ్నించే పరిస్థితి రాకుండా ఉండేందుకు, వారిలో భయాందోళనలు సృష్టించే కార్యక్రమంలో భాగంగా, ఈ మాదిరిగా దాడులు చేస్తూ, అన్యాయాలు చేస్తూ.. దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడు.

నిరసన కార్యక్రమాలు:

నేను ఒకటే హెచ్చరిస్తున్నాను. కచ్చితంగా వీటన్నింటిపై నిరసన చేస్తాము. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా, ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం రోజున, ఆయన ప్రసంగాన్ని అడ్డుకుంటూ, ఆయనను నిలదీస్తూ.. మా నిరసన గళం విప్పుతాం.

దాని తరవాత మంగళవారం నాడు, వైయస్సార్‌సీపీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరూ ఢిల్లీ వెళ్తారు. ఆ మర్నాడు ఢిల్లీలో సింబాలిక్ ప్రొటెస్ట్ చేస్తాము. రాష్ట్రంలో కొనసాగుతున్న దాడులు, ఇక్కడ దిగజారిన శాంతి భద్రతల పరిస్థితిని దేశమంతా గుర్తించేలా, వారు కూడా మాకు అండగా నిల్చేలా ఆ కార్యక్రమం చేస్తాం.

ఆ అవసరాన్ని వివరిస్తాం:

ఇప్పటికే ప్రధానమంత్రిగారి అపాయింట్‌మెంట్ కోరాం. రాష్ట్రపతి, హోం మంత్రిగారి అపాయింట్‌మెంట్ కూడా కోరుతాం. వారు అపాయింట్‌మెంట్ ఇస్తే.. కలిసి ఇక్కడి దారుణ పరిస్థితి వివరిస్తాం.

అలా ఇక్కడ రాష్ట్రపతి పాలన పెట్టాల్సిన అవసరం ఎంత ఉంది? అన్న విషయాన్ని గట్టిగా వారి తీసుకువెళ్లడం జరుగుతుంది.

ఇది ధర్మమేనా?:

ఇక ఈ ఘటనకు సంబంధించి, మా ప్రధాన డిమాండ్ ఒకటే. ఆ కుటుంబం ఏం పాపం చేసిందని ఆ పిల్లాడిని దారుణంగా చంపారు. అలా చంపడమే కాకుండా, ఆ పిల్లాడి మీద దుష్ప్రచారం కూడా చేస్తున్నారు. అతడిని హంతకుడిగా, ఫ్యాక్షన్ లీడర్‌గా చూపే ప్రయత్నం చేస్తున్నారు. అలా ఆ కుటుంబంలోని వారి జీవితాలతో ఆడుకుంటూ, వ్యక్తిత్వ హననం చేయడం ధర్మమేనా?

బాబు క్షమాపణ చెప్పాలి:

పోలీసులు అంత దారుణంగా ఎలా వ్యవహరిస్తారు? ప్రేక్షకపాత్ర ఎలా పోషిస్తారు?. దీనికి చంద్రబాబునాయుడుగారు క్షమాపణ చెప్పాలి. రాష్ట్రంలో జరుగుతున్న దాడులు ఖండించి, ప్రజలకు క్షమాపణ చెప్పి, ఇక మీదట ఇలాంటివి జరగవు అన్న భరోసా ప్రజలకు ఇవ్వాలి. అలాగే వైయస్ఆర్‌సీపీకి ఓటు వేసిన వారికి కూడా భరోసా ఇవ్వాలి. ఎందుకంటే, వైయస్సార్‌సీపీకి చెందిన వారు కూడా కొందరు ఓటు వేయడం వల్లనే ఆయన ఇవాళ ముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు.

అందుకే ఇవన్నీ..:

మొట్టమొదటగా చంద్రబాబుగారు ప్రజలకు క్షమాపణ చెప్పాలి. పోలీసులు వారి విధులు సక్రమంగా కొనసాగించేలా అడుగులు వేయాలి. ఇవన్నీ జరిగేలా, ఒత్తిడి తీసుకురావడం కోసమే, ఈ కార్యక్రమాలన్నీ చేయబోతున్నాం.

BUY / SELL
CAPITAL
AMARAVATI LPS
PLOTS
9440662699

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎలక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

# BUY / SELL CAPITAL AMARAVATI CRDA LPS PLOTS - 9440662699


## నరసాపురం ఎంపీడీఓ అదృశ్యంపై విచారణ...

నరసాపురం ఫెర్రీ బకాయిల వివరాలు అందించండి

అధికారులకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

నరసాపురం: నరసాపురం ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎమ్.వెంకటరమణారావు అదృశ్యం, అందుకు దారి తీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

అదృశ్యమైన అధికారి ఆచూకీ కనిపెట్టే చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. వెంకట రమణారావు రాసిన లేఖ, అందులోని వివరాల గురించి ఆరా తీశారు. నరసాపురం ఫెర్రీ కాంట్రాక్టర్ బకాయిలు అంశాన్ని లేఖలో ప్రస్తావించిన విషయాన్ని అధికారులు ఉప ముఖమంత్రివర్యులు దృష్టికి తీసుకువచ్చారు. ఫెర్రీ బకాయిల వివరాలు, ఈ విధంగా బకాయిలుపెడుతున్నవారి వివరాలను తక్షణమే అందించాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఒక అధికారి అదృశ్యమయ్యే పరిస్థితికి కారకులైనవారిపై చట్ట ప్రకారం చర్యలకు ఉపక్రమించాలని ఆదేశించారు.

## భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

**పూర్తి అప్రమత్తతతో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు**

అమరావతి: రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులతో సీఎం రివ్యూ చేశారు. వర్షాలు అధికంగా ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్షించారు. భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల్లో ఉన్న తాజా పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ శాఖ ద్వారా వర్షాలు, వరదలను అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం అన్నారు. ముందస్తు ప్రణాళికతో పనిచేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. ఈ ఏడాది లో ఇప్పటి వరకు సాదారణ వర్షపాతం 185 మి.మి గాను 244 మి.మి నమోదైందని, రాష్ట్ర వ్యాప్తంగా 31 శాతం అదనంగా వర్షపాతం నమోదైందని అన్నారు. 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయిన ప్రాంతాలు కూడా ఉన్నాయన్నాన్న సీఎం...చెరువు కట్టలు, వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా ఇసుక, మట్టి అక్రమ తవ్వకాల వల్ల గోదావరి కట్టలు బలహీన పడ్డాయని, వీటిపై దృష్టిపెట్టాలని అన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఫ్లడ్ మాన్యువల్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. విపత్తులు వచ్చినప్పుడే పనితీరు, సమర్థత బయటపడుతుందని...వర్షాల నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తంగా, డైనమిక్ గా పనిచేయాలన్నారు. వర్షాలు, వరదలు వచ్చిన తరువాత కాకుండా వాతావరణ శాఖ హెచ్చరికలు, పరిస్థితులను అంచనా వేసి అప్రమత్తంగా వ్యవహరిస్తే నష్టాలను నివారించగలుగుతామని సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ విషయంలో గతంలో ఉన్న వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందని...మళ్లీ వాటిని యాక్టివేట్ చేయాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్ లో అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

RAJADHANIVARTALU.COM




Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan